


పైరవీ ఉంటేనే పోస్టింగ్

- ప్రభుత్వం మారినా పోలీస్ శాఖలో మారని పరిస్థితి
- సిఫారసు లేఖలు లేనివారు దీర్ఘకాలంగా లూప్‌లైన్‌లోనే

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 3 : కొత్త ప్రభుత్వంలోనైనా ప్రాధాన్యం కలిగిన పోస్టింగ్ లభిస్తుందని ఆశిస్తూ దీర్ఘకాలంగా లూప్‌లైన్ పోస్టింగ్‌లో ఉన్న పోలీసు అధికారులకు నిరాశే ఎదురవుతున్నది. గత ప్రభుత్వ హయాంలో సిఫారసు లేకుంటే లూప్‌లైన్ పోస్టులకే పరిమితం అయిన పలువురు పోలీసు అధికారులు కొత్త ప్రభుత్వంలోనైనా సమర్థత, క్రమశిక్షణ, సీనియారిటీకి ప్రాధాన్యం కల్పిస్తారని ఆశించారు. కాని సీఐ, ఏసీపీ స్థాయి పోస్టింగ్‌లలో స్థానిక ప్రజాప్రతినిధులు, అమాత్యుల రికమండేషన్‌లు ఎక్కువైనట్లు విమర్శలు వినపడుతున్నాయి. గత ప్రభుత్వంలో సీఐ, ఏసీపీ, ఎస్‌ఐ పోస్టింగ్‌లకు తప్పనిసరిగా స్థానిక ఎమ్మెల్యే నుంచి రికమండేషన్ లెటర్ సంబంధిత పోలీసు ఉన్నతాధికారులకు వెళ్లేది. పోలీసు ఉన్నతాధికారులకు ఇష్టం ఉన్నా లేకున్నా ప్రజాప్రతినిధులు సూచించిన వారికే పోస్టింగ్‌లు ఇచ్చారు. కొన్ని సందర్భాల్లో నిక్కచ్చిగా వ్యవహరించిన పోలీసు అధికారులు ప్రజాప్రతినిధులకు నచ్చజెప్పి సమర్థులైన అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వాల్సి వచ్చింది. కొత్త ప్రభుత్వంలో ఈ పరిస్థితి మారుతుందని ఆశించినప్పటికీ దాదాపు అదే వైఖరి అవలంబిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఎస్‌ఐ, సీఐ, ఏసీపీల బదిలీలు భారీగా జరిగాయి. ఈ బదిలీల్లో స్థానిక ప్రజాప్రతినిధులు వారి మనసెరిగి మెదిలేవారు, దగ్గరి అధికారులు, మరి కొన్ని రకాల అనుకూలంగా ఉండేవారికి ఉత్తరంతో పోస్టింగ్‌లు ఇప్పించుకున్నారు. ఇలాంటి పోస్టింగ్‌లలో భారీగా డబ్బులు చేతులు మారాయని అప్పట్లో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఆ విధంగా పోస్టింగ్‌లు పొందిన పోలీసు అధికారులు కొందరు ఎన్నికల సమయంలో ఆ నాయకులకు అనుకూలంగా పనిచేసినట్లు ఎన్నికల సమయంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో కొందరు అధికారులపై కొత్త ప్రభుత్వం వచ్చిన అనంతరం వేటుకూడా పడింది.

● సీఐల బదిలీలకు రంగం సిద్ధం....

కమిషనరేట్ వ్యాప్తంగా సీఐల బదిలీలకు రంగం సిద్ధమవుతున్నది. ఎన్నికల ముందు గత ప్రభుత్వంలో పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా పోస్టింగ్‌లు పొందిన ఏసీపీ నుంచి ఎస్‌ఐ స్థాయి వరకు పోలీసు అధికారులను బదిలీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ బదిలీల గురించి తెలుసుకున్న కొందరు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, అమాత్యులను ప్రసన్నం చేసుకుని కీలక పోస్టింగ్‌లు పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం కరీంనగర్ టాస్క్‌ఫోర్స్, సీసీఆర్‌బీ సీఐల పోస్టింగ్‌లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మిగతా సీఐ, ఏసీపీల సర్వీసు కాలం రెండేళ్ళు పూర్తి కాలేదు. అయినప్పటికీ బదిలీలు చేసే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

● హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్‌ఐల బదిలీలకు కౌన్సెలింగ్...

కమిషనరేట్ పరిధిలో ఉన్న వివిధ ఠాణాలు, సర్కిల్ కార్యాలయం, డివిజన్ కార్యాలయాలతోపాటు వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్‌ఐలకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఒకే ఠాణాలో మూడు సంవత్సరాలపాటు పనిచేసిన హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్‌ఐలు బదిలీల కోసం దరఖాస్తులను ఇదివరకే చేసుకున్నారు. శనివారం పోలీస్ కమిషనర్ ఒక్కొక్కరిని పిలిచి మూడు చోట్ల ఆప్షన్లలో ఒకటి కేటాయించి బదిలీల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిసింది. కమిసనరేట్ వ్యాప్తంగా వంద మంది వరకు బదిలీలు జరిగే అవకాశముంది.

కాంగ్రెస్ ఎంపీ టికెట్‌కు
దరఖాస్తుల వెల్లువ

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 3: అధికార కాంగ్రెస్‌పార్టీ టికెట్‌పై పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురు నేతలు పోటీ పడుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి టికెట్‌ను ఆశిస్తూ ఉమ్మడి జిల్లాకు చెందిన 10 మంది నేతలు దరఖాస్తు చేసుకున్నారు. లోక్‌సభకు పోటీ చేసే ఔత్సాహిక అభ్యర్థులు తమ దరఖాస్తులను గాంధీభవన్‌లో సమర్పించాలని పార్టీ అధిష్ఠానం సూచించింది. దీంతో పలువురు నేతలు కరీంనగర్ నుంచి పోటీ చేసేందుకు టికెట్ ఇవ్వాలని కోరుతూ అర్జీ పెట్టుకున్నారు. శనివారం దరఖాస్తుల స్వీకరణ చివరి రోజున మాజీ ఎమ్మెల్సీ, టి సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. అంతకుముందు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, వెలిచాల రాజేందర్‌రావు (కరీంనగర్), ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర సంతోష్ (గంగాధర మండలం ఆచంపల్లి), టీపీసీసీ ప్రచార కమిటీ స్టార్ క్యాంపెయినర్ రేగులపాటి రమ్యారావు (కరీంనగర్), ఎన్ఆర్‌ఐ సింగిరెడ్డి సుమనారెడ్డి (కరీంనగర్), పొల్సాని స్నేహ, ఉప్పు రవీందర్ (కరీంనగర్) టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. గతంలో ఈ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ ప్రస్తుతం హుస్నాబాద్ శాసనసభ్యుడిగా ఎన్నికై రాష్ట్ర మంత్రివర్గంలో చోటుదక్కించుకున్నారు. దీంతో ఈ స్థానానికి కొత్త అభ్యర్థి ఎంపిక అవసరమైంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడంతో ఎంపీ స్థానానికి పోటీ పెరిగిందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నది.

జిల్లాలో కేన్సర్ స్క్రీనింగ్

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 3: అంతర్జాతీయ కేన్సర్ డేను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కేన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని జిల్లా వైద్యాధికారి కె లలితాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కేన్సర్‌కు సంబంధించి 56 సర్వైకల్, 89 రొమ్ము, 61 నోటి కేన్సర్ బాధితులను గుర్తించి చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రత్యేకించి జిల్లాలో తొమ్మిది ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా క్లినిక్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆసుపత్రుల్లో ఇప్పటి వరకు ఆరు కేన్సర్ కేసులు గుర్తించి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కీమోథెరపీ కేంద్రం అందుబాటులో ఉందన్నారు. జిల్లాలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సూపర్‌వైజర్లకు శనివారం డబ్ల్యూహెచ్‌వో సర్వైలెన్స్ అధికారి డాక్టర్ అతుల్ నిగమే ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించామని డీఎంహెచ్‌వో తెలిపారు.

నేను పక్కా లోకల్..

- మోదీ చేసిన అభివృద్ధితోనే ప్రజల్లోకి వెళతా
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య లోపాయికారి ఒప్పందం
- ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్‌కుమార్

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3: 'నేను పక్కా లోకల్... నా ముఖంతోనే జనంలోకి వెళతా.. ప్రధాని నరేంద్రమోదీ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఓట్లు అడుగుతా.. మీరు ఎంపీగా చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పి మీ ముఖాలతో ఓట్లడిగే దమ్ము మీకుందా' అని ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. శనివారం నగరంలోని తీగలగుట్టపల్లిలోని కోదండరామాలయం సమీపంలో 10 లక్షల రూపాయల ఎంపీ నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం జిల్లా జైల్ వద్ద 15 లక్షల ఎంపీ నిధులతో కొనుగోలు చేసిన అంబులెన్సు, ఇతర వైద్య పరికరాల సేవలను ప్రారంభించారు. ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలే పట్టించుకోని మేధావి వినోద్‌కుమార్ అని, ఓటర్లను, ప్రజలను గుర్తుపట్టని నాయకుడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందమేమిటో కరీంనగర్ ప్రజలకు తెలుసునని, తనపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాఖ్యలను జనం పట్టించుకోవడం లేదని చెప్పారు. ఎంపీగా ఏమి చేశావని ప్రశ్నిస్తున్న పొన్నం ప్రభాకర్, వినోద్‌కుమార్ ఒక్కసారి కరీంనగర్-వరంగల్-ఎల్కతుర్తి-సిద్దిపేట రోడ్డు వద్దకు వెళితే తెలుస్తుందన్నారు. తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్‌బ్రిడ్జి వద్దకు వెళితే తాను చేసిన అభివృద్ధి ఏమిటో తెలుస్తుందని అన్నారు. గ్రామాల్లో కట్టెల పొయ్యి బాధలు తప్పించింది మోదీ సర్కారేనన్నారు. ఉపాధి హామీ పనులు, ఉచిత రేషన్ బియ్యం మోదీ ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 12 వేల కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చానని సంజయ్ వెల్లడించారు. మీరు ఎంపీగా ఉన్నపుడు ఏమీ చేశారో చెప్పే దమ్ముందా.. స్మార్ట్‌సిటీ నిధులు దారి మళ్లిస్తే ఏనాడైనా మీరు ప్రశ్నించారా అని సంజయ్ ప్రశ్నించారు. కరీంనగర్ నియోజకవర్గంలో బీజేపీకి ఓటు వేస్తారనే అక్కసుతో ఓటర్లను దూరప్రాంతాల పోలింగ్ కేంద్రాలకు కేటాయించారని విమర్శించారు. ఒకే ఇంట్లో 10 మంది ఓటర్లు ఉంటే అందరికి ఒకే బూత్ కేటాయించకుండా పోలింగ్ శాతం తగ్గించేందుకు కుట్ర చేశారని విమర్శించారు. కరీంనగర్‌లో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేశారని, దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని సంజయ్ పేర్కొన్నారు. తనను మత రాజకీయాలు చేస్తున్నానని చెబుతున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నేతలు చేస్తుందేమిటనీ, వేంకటేశ్వరస్వామి గుడివద్ద నామాలు పెట్టుకొని కార్యక్రమాలను చేస్తూ.. మీరు చేస్తోందేమిటో చెప్పాలని అన్నారు. అయోధ్య అక్షింతలను చులకన చేసిన చరిత్ర కాంగ్రెస్ నేతలదని, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు కుహనా సెక్యూలర్ వాదులని, హిందువులమని చెప్పుకోలేని దద్దమ్మలని విమర్శించారు. అద్వానీకి భారత రత్న పురస్కారాన్ని ప్రకటించడం హర్షణీయమని అన్నారు. అద్వానీకి భారతరత్న పురస్కారం దక్కడం బీజేపీ కార్యకర్తలకు అందిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేశ్, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లా కారాగారం వద్ద అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ బండి సంజయ్‌కుమార్

బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించుకుందాం

- పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరుగుతాయి
- వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యం ఉంటుంది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల, ఎంపీ బండి సంజయ్‌కి ఆహ్వానం
- తన వంతుగా రూ. ఐదు లక్షల విరాళం అందజేత
- మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 3: కరీంనగర్ మార్కెట్‌రోడ్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 14 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుకుందామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం శ్రీవారిని మంత్రి దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం నగర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు జరుగుతాయని, దేవాదాయ శాఖ ఆలయ బాధ్యులు, అధికారులు అందరూ ఇందులో భాగస్వాములవుతారని తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు నగర ప్రముఖులు, దాతలతో ఒక ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. తాను కూడా ఒక భక్తుడిగా ఈ ఉత్సవాల్లో పాల్గొంటామని అన్నారు. గతంలో ఆదాయ వివరాలు లేకున్నా, ఖర్చుల లెక్కలు కనిపిస్తున్నాయని, సుమారు కోటి 80 లక్షల నుంచి 2 కోట్ల రూపాయల వరకు ఉత్సవాలకు ఖర్చయినట్లు తెలుస్తోందని అన్నారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్, గ్రానైట్ అసోసియేషన్, కిరాణ వర్తక సంఘం, ఇతరులు స్పందించి విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్సవాలకు ఎవరు ఎంత ఇచ్చిందనే లెక్క పారదర్శకంగా కమిటీకి అందించాలన్నారు. ఆర్థిక లావాదేవీల్లో తామెవరం భాగస్వామ్యులం కామని, వ్యవస్థాపక వంశపారంపర్య ధర్మకర్తల నేతృత్వంలో, దేవాదాయశాఖ అధికారులు, వేద పండితులు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయని స్పష్టం చేశారు. దైవకార్యం కనుక తప్పులు చేయవద్దని, అధికార దుర్వినియోగం చేయవద్దని, అట్టహాసం, ఆడంబరాలను పోవద్దని విజ్ఞప్తి చేశారు. దాతలు స్పందించి ముందుకు వచ్చి ఉత్సవాల్లో పాల్గొని శ్రీవారి ఆశీస్సులు పొందాలని కోరారు. తనవంతుగా ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నానని ప్రకటించారు. డబ్బులు ఇచ్చినవారు ప్రత్యేక రిజిస్టర్‌లో వారి పేర్లను నమోదు చేయాలని, ఉత్సవాలు ముగియగానే వారి వివరాలు భక్తులందరికీ తెలియజేయాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా మున్సిపల్ కమిషనర్, ఏసీపీ, ఆర్డీవో, ఎండోమెంట్ కమిషనర్, వ్యవస్థాపక ధర్మకర్తలు వారి వారి విధులను నిర్వహిస్తారని తెలిపారు. ఉత్సవాల తేదీల విషయంలో ఎవరినీ కించపరచలేదని, ఇది రాజకీయం కాదని తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎంపీ బండి సంజయ్ కుమార్‌తోపాటు మాజీ ప్రజాప్రతినిధులందరు కూడా ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని బహిరంగంగా ఆహ్వానిస్తున్నామన్నారు. వారు కూడా ఆర్థిక, కార్యనిర్వహణ బాధ్యతల్లో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి జిల్లా భక్తులు గతంలో మాదిరిగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, వ్యవ స్థాపక వంశపారంపర్య ధర్మకర్తలు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఆర్డీవో మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్, టౌన్ ఏసీపీ నరేందర్, ఈవో వుడుతుల వెంకన్న, గుదిమెళ్ళ విజయకుమారాచార్యులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్



వెంకటేశ్వర దేవాలయం వ్యవస్థాపక ఛైర్మన్ చకిలం శ్రీనివాస్‌కు ఐదు లక్షల విరాళం అందజేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులు/సంవత్సర చందాదారులుగా చేరాలనుకుంటూన్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.

కరీంనగర్ : 99854 79333
చొప్పదండి : 63026 28816
హుజురాబాద్ : 98492 64461
జమ్మికుంట : 98499 55462
ACM : 99854 11274

ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైంది

- విప్లవాత్మక మార్పులతో సామాన్యులకు కార్పొరేట్ వైద్యం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 3: వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శనివారం తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత కరీంనగర్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. మోకీలు, వెన్ను, ఆపరేషన్లు చేయించాలంటే గతంలో హైదరాబాద్‌కె వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం కరీంనగర్‌లోనే రోబోటిక్ ఆపరేషన్లు అందుబాటులోకి రావడం శుభపరిణామం అని అన్నారు. కరీంనగర్‌లో రాష్ట్ర స్థాయి వైద్య సదస్సును నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, నిర్వాహణ కమిటీ కార్యదర్శి డాక్టర్ బంగారి స్వామి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ బండారి రాజ్‌కుమార్, చెన్నాడి అమిత్‌కుమార్, వెంకట్‌రెడ్డి, కాన్ఫరెన్ చైర్మెన్ మోతీలాల్, తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేన్ అధ్యక్షుడు విజయభాస్కర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగుల కమలాకర్

కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపారు

● ఎమ్మెల్యే మల్లారెడ్డి

గంగాధర, ఫిబ్రవరి 3: కేసీఆర్ రాష్ట్రాన్ని అద్భుతంగా అభివృద్ధి చేసి దేశంలో నంబర్‌వన్‌గా నిలిపారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. చొప్పదండి నియోజకర్గ స్థాయి టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశాన్ని శనివారం గంగాధరలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ పదేళ్లలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం 1,60, 083 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఏడు వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఫిబ్రవరి నెలాఖరు వరకు అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల వివరాలను గుర్తించి రెండు లక్షల ఉద్యోగాలకు ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఐదేళ్లలో ఎంపీ బండి సంజయ్ నయాపైసా అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు అబద్దాలు చెప్పి మోసం చేశారన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు అందరు పట్టుదలతో పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ విజయ, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

NEW SOFA MANUFACTURE

★ SOFA SALES & REPAIR, VELVET CLOTH, REXINE FOAM, PU&EPE FOAM AND HOSPITAL MATTRESS AVAILABLE. FANCY REXINE HOUSE, SIKHWADI, KNR. 98492 62752, 90008 88703

AJK-158965

అద్భుత అవకాశం

★ నెలకి 30 వేల నుండి 50 వేలకు పైగా సంపాధించుకునే అవకాశం. విద్యార్థులు, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్, ఎల్‌ఐసి ఏజెంట్స్, మార్కెటింగ్ పర్సన్స్ మొ॥. సెల్ : 9848214521

AJW-177883

ప్లాట్లు అమ్మబడును

సిరిసిల్ల టౌన్, సిద్దిపేట బైపాస్ రోడ్‌లో 30, 60 ఫీట్ల రోడ్లతో DTCP RERA అప్రూవ్డ్ వెంచర్ ప్లాట్లు అమ్మబడును. సంప్ర : డా॥ ఇమాద్ ఉద్దీన్ అహ్మద్ ఫోన్ : 99596 59393

AJK- 14792

BUSINESS OFFER

★ Sri Avani Eco-life Pvt. Ltd. తక్కువ పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించండి. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బయో డిగ్రేడబుల్ కవర్లను మార్కెటింగ్ చేయుటకు మండలాల వారిగా డీలర్లు కావలెను. Ph:9493786468 / 6301041696.

AJH-13344

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

3+2 స్కీం కలదు

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640
జగిత్యాల :- సెల్: 99854 11262
మెట్‌పల్లి :- సెల్: 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

3-1-397/ఎ, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ప్రక్కన, అంబేడ్కర్ రోడ్, కరీంనగర్

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది
కిడ్నీ వ్యాధులు : మూత్రపిండాలలో రాళ్ళు, మంట, మూత్ర విసర్జనలో సమస్యలు, అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు	డా॥ మహేష్ కోట MD, IDCCM, DNS (Nephro) కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్	05-02-2024 1వ సోమవారం ఉదయం10 గం॥ నుండి సాయంత్రం 4 గం॥ వరకు
వెన్నెముక వ్యాధులకు కన్సల్టేషన్: నడుము నొప్పి, మెడ నొప్పి, కాళ్ళు చేతులు తిమ్మిర్లు, నరం ఒత్తిడి సమస్యలు, వెన్నెముక (ఫ్రాక్చర్ ట్రీట్‌మెంట్స్), పార్శ్వగూని చికిత్స (స్కోలియోసిస్ సర్జరీ), వెన్నెముక ఇన్‌ఫెక్షన్, అడ్వాన్స్‌డ్ స్పైనల్ టెక్నిక్స్	డా॥ కిరణ్ కుమార్ వింగుట్ల MBBS, D Ortho, MRCS (Edinburgh-UK), FRCS Ed (Tr & Ortho), Mch Ortho UK, BOA Sr. Spine Fellowship UHW, Cardiff, UK సీనియర్ కన్సల్టెంట్ స్పైన్ సర్జన్	06-02-2024 1వ మంగళవారం ఉ॥ 10 గం॥ నుండి మ॥ 4 గం॥ వరకు
గ్యాస్ట్రో వ్యాధులు : ప్యాంక్రియాస్, లివర్, కడుపు మరియు ప్రేగులకు సంబంధించిన వ్యాధులు	డా॥ ఎం.ఎస్. పవన్ కుమార్ MS, M.Ch (AIIMS), FLT (Seoul) కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్	
న్యూరో & ఇంటర్వేన్షనల్ రేడియాలజి వ్యాధులు : మెదడులో రక్తనాళాలు బ్లాక్ అవ్వడం, కాళ్ళల్లో రక్తనాళాలు మెలిక పడటం, కాన్పు తరువాత గర్భాశయంలో అధిక రక్తస్రావం, దగ్గినపుడు రక్తం పడటం,డయాలసిస్ ఫిస్టులా బ్లాక్ అవ్వడం	డా॥ శ్రీహరీష్ వంకాయలపాటి MBBS, DNB, DM (Neuro & Interventional Radiology) MNAMS, EDiR (European diploma in radiology) కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ న్యూరోరేడియాలజిస్ట్	07-02-2024 1వ బుధవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 4 గం॥ వరకు
జాయింట్ రీప్లేస్‌మెంట్ : మోకాళ్ళు, తుంటి, మోచేయి, భుజం, కీళ్ళు వెన్నెముక నొప్పులు మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ అమిత్ రెడ్డి పి MBBS, PGD (Orthopaedics), DNB (Orthopaedic Surgery), MNAMS (Orthopaedic Surgery) సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్	
కార్డియాలజి వ్యాధులు : పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు, గుండె దడ, ఆయాసం, ఇతరల అన్ని రకముల గుండె జబ్బులు కలవారు	డా॥ ఎ. గురు ప్రకాష్ MD, DM (Cardiology) కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్	08-02-2024 2వ గురువారం ఉదయం10 గం॥ నుండి సాయంత్రం 4 గం॥ వరకు
అంకాలజీ కన్సల్టేషన్ : రొమ్ము క్యాన్సర్, తల, మెడ క్యాన్సర్, స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లు, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఎముక మృదు కణజాల క్యాన్సర్,	డా॥ హరీష్ కంచెర్ల MD, DM కన్సల్టెంట్ మెడికల్ హెమటో అంకాలజిస్ట్	
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ మహమ్మద్ ఏజాజ్ ఉద్దీన్ MS (Orthopaedics), DNB (Orthopaedics), MNAMS, FAGE కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ ఆర్థోస్కోప్ & జాయింట్ రీప్లేస్‌మెంట్స్	09-02-2024 2వ శుక్రవారం ఉదయం10 గం॥ నుండి సాయంత్రం 4 గం॥ వరకు
ఊపిరితిత్తుల వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక దగ్గు, శ్వాసలో గురక, శ్వాస తీసుకోవటంలో కష్టం, ఆస్తమా, ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల క్యాన్సర్, టీబి (క్షయ), అలర్జీ మరియు సిఓపిడి	డా॥ కె. ఎస్. సామ్రాట్ MD, DM (Pulmo), Fellowship in Interventional Pulmonology కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్	

అపాయింట్‌మెంట్ కొరకు: 915 424 6125

మానసిక వేదనతో ఒకరి ఆత్మహత్య

కోల్‌సిటీ, ఫిబ్రవరి 3: గోదావరిఖని చంద్రశేఖర్‌నగర్‌లో నివసముండే శ్రీపతి నరేష్(37) అనే వ్యక్తి మానసిక వేదనతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. అతనికి భార్య జ్యోత్స్న, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికునిగా పనిచేసిన నరేష్‌కు మానసిక స్థితి సరిగా లేక పోవడంతో ఎర్రగడ్డ మెంటల్ కేర్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. కొన్ని రోజులుగా తాను చనిపోతానని అంటుండేవాడని, శనివారం ఉరి వేసుకున్నట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సమ్మయ్య పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 3 : కరీంనగర్ గాంధీరోడ్ ప్రాంతంలోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న 8 మందిని ఒకటో టాణా పోలీసులు అరెస్టు చేశారు. ఒకటో టాణా ఎస్ఐ రవి ఆధ్వర్యంలో శనివారం రాత్రి దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన 8 మంది వద్ద నుంచి 49,580 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రవి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకులకు తీవ్రగాయాలు

ఎలిగేడు, ఫిబ్రవరి 3: మండలంలోని సుల్తాన్‌పూర్‌లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ధూళికట్ట గ్రామానికి చెందిన తండ్రి కొడుకులు కట్కోజుల రామ్మూర్తి(55), కొడుకు సుబ్రమాణ్యం(25)లకు తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం.. తండ్రికొడుకులు కరీంనగర్ ఆసుపత్రికి వెళుతుండగా సుల్తాన్‌పూర్‌లో ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్థులు వారిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. కాగా డెంగ్యూతో బాధపడుతున్న సుబ్రమాణ్యం ఆసుపత్రికి వెళుతున్న తరుణంలో ప్రమాదంలో గాయపడ్డారు. జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణను వివరణ కోరగా బాధితుల నుంచి ఫిర్యాదు రాలేదని చెప్పారు.

తెలంగాణ ఎన్టీపీసీ 2వ యూనిట్

ట్రయల్ రన్ సక్సెస్

● 800 మెగావాట్ల ఫుల్ లోడ్‌కు చేరిక

● త్వరలో కమర్షియల్ ఆపరేషన్ ప్రకటన



ట్రయల్ రన్ సందర్భంగా ఈడీ, అధికారులు

జ్యోతినగర్, ఫిబ్రవరి 3 : ఎన్టీపీసీకి చెందిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(టిఎస్‌టిపిపి) స్టేజ్ 1 పూర్తి సామర్థ్యానికి చేరుకుంది. ప్రాజెక్టులోని 800 మెగావాట్ల 2వ యూనిట్‌కు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. గత బుధవారం రాత్రి యూనిట్‌కు సంబంధించి ట్రయల్ రన్ చేయగా 72 గంటలపాటు కొనసాగిన ట్రయల్ రన్ సక్సెస్ అయింది. శనివారం రాత్రి 9.20 గంటలకు యూనిట్లో 800 మెగావాట్ల ఫుల్ లోడ్‌కు చేరుకుంది. ట్రయల్ రన్ చివరి దశను ప్రాజెక్టు ఈడీ కేదార్ రంజన్ పాండు ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. యూనిట్ ఫుల్ లోడ్‌కు చేరుకోవడం, ట్రయల్ రన్ విజయవంతం కావడంతో ఈడీ కేదార్ రంజన్ టిఎస్‌టిపిపి అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఈడీ, అధికారులు ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో జీఎం సంజీవ్ కుమార్ సాహా, జీఎం జి.బి.సురేష్, జీఎం సంతోష్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు


మానకొండూర్, ఫిబ్రవరి 3: మానకొండూర్‌లో ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కనుకయ్య అతని తల్లితో కలిసి శనివారం వీణవంక మండలంలోని జంగంపల్లి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మానకొండూర్‌లో కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న కారు వీరి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. ప్రమాదంలో తల్లి, కుమారుడికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఈనెల 9న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | తారకరామ 70ఎంఎం - కాచిగూడ
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ | మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
కోహార్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ | సాయిరంగ్ 70 ఎ/సి - మియాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | SV సినీప్లెక్స్ 70 ఎంఎం - పటాన్‌చెరు
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | స్వప్న కాంప్లెక్స్ - కాటెదాన్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
సంగీత 70 - ఆర్.సి.పురం | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
శివశక్తి 70 ఎంఎం - కొంపల్లి | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | వెంకటేశ్వర 70 - తూప్రాన్
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | ముకుంద్ 70 - మేడ్చల్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS LLP

ఈనెల 07న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.15,2.30,6.15,9.30
దేవి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00am
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 8.00,11.00,2.00,6.00,9.00
వెంకటరమణ - వరంగల్ 8.00am
NATTIS ENTERTAINMENTS RELEASE



ACTION-PACKED BLOCKBUSTER నేడే చూడండి




స్వప్న 70ఎంఎం ఎ/సి - కాటెదాన్ 6.00pm

విజయవంతమైన 4వ వారం



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | BR హైటెక్ - మాదాపూర్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
విమల్ 70ఎంఎం - బాలానగర్ | ముక్తఅవలక్ష్మి 70 - శంషాబాద్
VLS శ్రీదేవి 70 - సికింద్రాబాద్ | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ
కుమార్ 70ఎంఎం - కాచిగూడ | గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70 - నాచారం
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | సూపర్ 70 - బాలాపూర్
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీకృష్ణ 70 - హాలియాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | శివరంజని 70 - ఇస్నాపూర్
తాక్కూర్ 70 - ఇసిబెల్ | ముకుంద్ 70 - మేడ్చల్

SUPER HIT నేడే చూడండి



ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.15pm | స్వప్న 70 - కాటెదాన్ 11.15am

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 2.00,9.00
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 7.30,9.30
సాయిపూజ 70 - సూరారం 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,6.00

BLOCKBUSTER విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 3: ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై ఓ ఆటో శుక్రవారం స్టాపర్ బోర్డును ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం భవానిపేటకు చెందిన ఆటో డ్రైవర్ నరేష్‌గౌడ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భవానిపేటకు చెందిన నరేష్‌గౌడ్ తన ఆటోను నడుపుతూ అక్కడ నుంచి సిరిసిల్ల వైపునకు వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న స్టాపర్ బోర్డును అతివేగంగా ఢీకొట్టాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

ముగ్గురు వ్యక్తుల బైండోవర్

ఎల్లారెడ్డిపేట ,ఫిబ్రవరి 3: ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ శివారులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ముగ్గురు వ్యక్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని ఎస్సై రమాకాంత్ శనివారం తెలిపారు. మండలంలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో రాత్రి వేళలో గస్తీకాస్తున్న తమ పోలీస్ సిబ్బందికి బొప్పాపూర్, కోనరావుపేట గ్రామాలకు చెందిన బొమ్మన వేణి భరత్, బొండ్ల గణేష్, పని అఖిల్‌లు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించారని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకొని విచారించి తహసీల్దార్ రాంచంద్రం ఎదుట హాజరు పరిచామని చెప్పారు. రాత్రివేళలో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ఎస్సై రమాకాంత్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

రుద్రంగి, ఫిబ్రవరి 3 రుద్రంగి మండల కేంద్రం శివారులోని మానాల ఎక్స్‌రోడ్డు వద్ద రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రంగికి చెందిన గడ్డం లక్ష్మణ్ అనే వ్యక్తి పెట్రోల్ పంపు నుంచి బైక్‌పై బయటకు వస్తుండగా యూపి రాష్ట్రానికి చెందిన ఇద్దరు కూలీలు రుద్రంగి నుండి కోరుట్ల వైపు బైక్‌పై వెళ్తున్న క్రమంలో ఎదురెదురుగా ఢీకొన్న సంఘనలో ముగ్గురు వ్యక్తులకు తీవ్రగాయాలు కావడంతో క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో మృతదేహం లభ్యం

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: మండలంలోని సిర్సపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహం శనివారం లభ్యమైనట్లు గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఓ గుర్తు తెలియని మృతదేహం కొట్టుకొని వస్తుండటంతో గమనించిన గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటికి తీయించారు. తనిఖీ చేయగా మృతుడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌కు చెందిన ఆర్.శశిధర్‌గౌడ్(40)గా గుర్తించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 3: తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రమాదవశాత్తూ తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడు సుద్దాల కొండయ్య తీవ్రంగా గాయపడ్డాడు. కొండయ్య స్థానికులు సిరిసిల్ల జిల్లా అసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఆరుగురు మందుబాబులకు జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 3: సిరిసిల్ల పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురు మందుబాబులకు రెండు రోజులు జైలు శిక్షతో పాటు జరిమానా, మరో 9మందికి జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ శనివారం తీర్పు వెల్లడించారని టౌన్ సిఐ రఘుపతి తెలిపారు. సిరిసిల్ల పట్టణ పరిధిలో గత 15రోజుల వ్యవధిలో పోలీసుల తనిఖీల్లో 15మంది మందుబాబులు పట్టుబడ్డారన్నారు. వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి మరెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించామన్నారు. అనంతరం వీరిని కోర్టులో ప్రవేశపెట్టగా ఆరుగురు మందుబాబులకు రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 3వేల జరిమానా, మరో 9మందికి ఒక్కొక్కరికి రూ. 5వేల జరిమానా విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారని తెలిపారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి



సిరిసిల్లలో ధర్నా చేస్తున్న గిరిజనులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 3: పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతులపై గత ప్రభుత్వంలో అటవీశాఖ అధికారులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజనులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనరావుపేట మండలం జైసేవాలాల్ తండాలో సుమారు 64 మంది గిరిజనులపై అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. అక్రమ కేసుల్లో కోర్టుకు వెళ్లడానికి గిరిజనులు ఇబ్బంది పడుతున్నారన్నారు. గత ప్రభుత్వం సర్వే నిర్వహించి కొందరు గిరిజనులకు పట్టాలు ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోవడంతో గందరగోళం ఏర్పడి కేసుల వరకు వెళ్లిందన్నారు. ప్రజాపాలనంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్య వేదిక, గిరిజన నాయకులు మధుకర్‌నాయక్, భూక్యా నాయక్, రంజీనాయక్, గిరిజన మహిళలు లక్ష్మీబాయ్, చాంకిబాయి, కైకాబాయి, కవిత పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో సత్తా చాటాలి

● డీవైఎస్‌వో కీర్తిరాజవీరు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 3: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు విశేష ప్రతిభ చాటి రాష్ట్ర చాంపియన్లుగా నిలవాలని డీవైఎస్‌వో కీర్తిరాజవీరు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా రగ్బీ జట్టు అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇటీవలి కాలంలో రగ్బీ క్రీడకు మంచి ఆదరణ లభిస్తుందని అన్నారు. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు వివిధ క్రీడాంశాలలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడా పతాకాన్ని ఎగురవేస్తుండడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈనెల 4,5 తేదీల్లో యాదాద్రి జిల్లా భువనగిరిలో జరుగబోయే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.చిరంజీవాచారి, రంగు నిరంజన్, గౌరవ అధ్యక్షుడు కొరిమి సంతోష్, పిఈటి శివ తదితరులు పాల్గొన్నారు.

ఒబులాపూర్‌లో చోరీ



బీరువా పగులగొట్టి చిందర వందర చేసిన వస్తువులు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 3:తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో బత్తుల నర్సయ్య ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బీరువా పగులగొట్టి రూ.30 వేల నగదుతో పాటు 60 తులాల వెండి ఆభరణాలతో పాటు 5 గ్రాములు బంగారం ఎత్తుకెళ్లినట్లు తెలిపారు.

ముగిసిన త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు



సంగీత కచేరి చేస్తున్న లత, తిరుమల బృందం



నాటిక ప్రదర్శన

వేములవాడ, ఫిబ్రవరి 3: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలు శనివారం రాత్రి ముగిశాయి. చివరి రోజు ఉదయం ఎం.వి. సింహాచలశాస్త్రి భాగవతార్ హరికథ వినిపించగా, లత, తిరుమల, శ్రీలత, పద్మలత, వెన్నెల, మాలతి, వాణి సంగీత కచేరి నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీరాం భట్టార్ భాగవతార్ హరికథ గానం చేయగా, సాయంత్రం రాఘవేందర్ తబలపై సోలో కచేరీ నిర్వహించారు. అనంతరం హరిప్రియ శాస్త్రీయ సంగీత కచేరి నిర్వహించారు. రాత్రి ఎస్. శ్రీనివాస్ ఏకపాత్రాభినయం చేయగా, చివరగా శ్రీ లక్ష్మీనరసింహ నాట్యమండలి వారు శ్రీకృష్ణ రాయభారం పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

భూమిని రక్షిస్తేనే భవిష్యత్తు : ఈషా ఫౌండేషన్ ప్రతినిధి సుసాన్

వేములవాడ: భూమిని రక్షించుకుంటేనే మనందరికీ భవిష్యత్తు ఉంటుందని ఈషా ఫౌండేషన్ ప్రతినిధి, నెదర్లాండ్స్‌కు చెందిన సుసాన్ సమాధానం అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలకు శనివారం ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం భూమిలో నేల సారం కోల్పోతున్న విషయం మనం గ్రహించలేకపోతున్నామన్నారు. భూమిని రక్షించడం, సారాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కృష్ణప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

- వేములవాడలో ప్రైవేట్ లాడ్జీలు, తనిఖీలు

వేములవాడ, ఫిబ్రవరి 3: ప్రైవేట్ లాడ్జిలు, అద్దె గదుల నిర్వాహకులు రికార్డులు సక్రమంగా నిర్వహించాలని వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు. శనివారం వేములవాడ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో కలిసి ఆయన ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గదులు అద్దెకు ఇచ్చే సమయంలో కచ్చితంగా ఫొటో గుర్తింపు కార్డు కలిగివున్న ఆధార్ ఇతరత్రా వాటిని జిరాక్స్ రూపంలో తీసుకొని నెలరోజుల వరకైనా భద్రపరచాలని చెప్పారు. రికార్డులో కూడా వారి పూర్తి వివరాలు సెల్ నెంబర్‌తో సహా నమోదు చేయాలన్నారు. సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పని చేసేలా చూసుకోవాలన్నారు. వ్యాపార సముదాయాలు కూడా ఇదే తరహాలో ఏర్పాటు చేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో సిఐలు కృష్ణకుమార్, కిరణ్‌కుమార్, ఎస్సైలు ఉన్నారు.



అద్దె గదులను తనిఖీ చేస్తున్న పోలీసులు

రేపు రేకుర్తిలో మెల్లకన్నుకు చికిత్స

కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 3: నగరంలోని రేకుర్తి కంటి ఆసుపత్రిలో మెల్ల కన్నుకు చికిత్స కోసం 5వ తేదీ సోమవారం ప్రత్యేక వైద్యులు అందుబాటులో ఉంటారని రేకుర్తి ఆసుపత్రి ట్రస్టు సభ్యుడు కోల అన్నారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మెల్లకన్ను, చిన్న పిల్లల్లో కంటి సమస్యలు, చిన్న పిల్లల్లో శుక్లం (మోతెబిందు) చికిత్స అందించేందుకు ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సేవలు అందిస్తారన్నారు. హైదరాబాద్‌లో దొరికే సేవలు తక్కువ ఖర్చుతో కరీంనగర్‌లో పొందడానికి 7673983940 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: కరీంనగర్ రూరల్ మండలం నగునూరులోని గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి మహిళా అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి సమత ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు-1 బోధించుటకు రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూ, పీజీ ఉత్తీర్ణత శాతం, బోధన అనుభవం నెట్/సెట్ అర్హత కలిగిన అభ్యర్థులను సోమవారం ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు కలెక్టర్ కార్యాలయంలో వారధిలో దరఖాస్తు చేసుకుని సోమవారం 5వ తేదీన నిర్వహించే రాత పరీక్షకు, డెమో, ఇంటర్వ్యూకు ఉదయం 9 గంటలకు కళాశాలలో హాజరు కావాలన్నారు.

కాంగ్రెస్ పాలన ఉన్నా.. లేకున్నా ఒక్కటే

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పూజలు

మల్యాల, ఫిబ్రవరి 3: రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఉన్నా లేకున్నా ఒకటే అని గతంలో 56 ఏళ్ల పాటు రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదని ఇప్పుడు కూడా న్యాయం చేయదు అని, ప్రజలు కూడా నమ్ముతున్నారని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సి.మల్లారెడ్డి అన్నారు. శనివారం ఆయన కొండగట్టు అంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం విలేఖరులతో మాట్లాడారు. 50 రోజుల కాంగ్రెస్ పాలనలో 50 వేషాలు వేశారని ముందు రోజుల్లో కూడా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరుగదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వచ్చాకే రాష్ట్రంలో దేవాలయాలు అభివృద్ధికి నోచుకున్నాయని అందులో భాగంగానే కొండగట్టు అభివృద్ధికి రూ.100కోట్లు విడుదల చేయడంతో పాటు మరో 500 కోట్లు మంజూరు చేశారని ప్రస్తుత ప్రభుత్వం అవి విడుదల చేసి గొప్ప క్షేత్రంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 16 ఎంపీ స్థానాలు గెలుపొందాలని అంజన్నకు మొక్కుకున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జడ్పీటీసీ రామ్మోహన్‌రావు, విండో చైర్మన్ సాగర్‌రావు, డైరెక్టర్ కొంక నర్సయ్య ఉన్నారు.

● అంజన్నకు పూజలు

కొండగట్టు అంజనేయస్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆలయ అర్చకులు స్వాగతం పలుకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు శాలువాతో సత్కరించారు. అయితే ఆలయంలోకి మల్లారెడ్డి వచ్చినప్పుడు ఆయన వెంట గన్‌మెన్ ఆయుధంతో రావడం వివాదాస్పదంగా మారింది. గన్‌మెన్ ఆయుధంతో ఆలయంలోకి రావడం పట్ల ఆలయ సిబ్బందితో పాటు పలువురు వారించినప్పటికీ అలాగే ఉండడం పట్ల భక్తులు విస్మయం వ్యక్తం చేశారు.

భక్తులతో కిక్కిరిసిన కొండగట్టు



కొండగట్టు ఆలయం వద్ద భక్తులు



ధర్మపురిలో భక్తుల క్యూలైను

మల్యాల, ఫిబ్రవరి 3: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధి శనివారం భక్తులతో కిక్కిరిసింది. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర నేపథ్యంలో వేలాదిగా భక్తులు వేకువజాము నుంచే స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులు ఆలయంలో అంజన్నను దర్శించుకున్న అనంతరం బేతాళుడు, శ్రీరాముల వారికీ మొక్కులు తీర్చుకున్నారు. దాదాపు ఇరవై వేలకు పైగా భక్తులు అంజన్నను దర్శించుకున్నారు. భక్తుల రద్దీ రోజంతా నిరంతరంగా కొనసాగింది. వందలాది వాహనాలతో ఘాట్‌రోడ్డు, బొజ్జపోతన పరిసరాలు నిండిపోయాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఈవో వెంకటేష్, ఏఈవో శ్రీనివాస్ ఇతర అధికారులు, పోలీసులు పర్యవేక్షించారు.

ధర్మపురిలో భక్తుల రద్దీ

ధర్మపురి : ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయాలకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాల వద్ద లోక క్షేమార్థం నరసింహ హోమం జరిపారు. ఈవో సంకటాల శ్రీనివాస్, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

వీడని వృద్ధురాలి మిస్సింగ్ మిస్టరీ

● పదినెలలుగా కొనసాగుతున్న విచారణ



లింగవ్వ (ఫైల్)

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 3: ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన బత్తుల లింగవ్వ (63) అనే వృద్ధురాలు అదృశ్యమై పదినెలలు గడిచింది. గతేడాది మే 12వ తేదీన అదృశ్యమైనట్లు ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. దీనిపై పదినెలలుగా విచారణ కొనసాగుతోంది. గ్రామస్థుల వివరాల ప్రకారం.. ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరుకు చెందిన బత్తుల లింగవ్వ భర్త లింగయ్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించాడు. లింగవ్వకు సంతానం కాకపోవడంతో లింగయ్య రెండో పెళ్లి చేసుకోగా వారికి ఓ కూతురు ఉంది. అయితే రెండో భార్య పదేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించింది. రెండో భార్య మరణించడానికి ముందే లింగయ్య తనకు వంశపారంపర్యంగా వచ్చిన 1.20 ఎకరాల భూమిని మొదటి భార్య లింగవ్వకు 20 గుంటలు, రెండో భార్యకు 20 గుంటలు, ఆయన పేరిట 20 గుంటలు మార్పిడి చేసుకున్నాడు. లింగయ్య తన 20 గుంటల భూమిని అవసరాల రీత్యా విక్రయించుకోగా రెండో భార్య పేరిట ఉన్న 20 గుంటలు ఆమె కూతురు పేరిట మార్పిడి జరిగింది. లింగవ్వ అదృశ్యానికి ముందు ఆమె పేరిట ఉన్న 20గుంటల భూమి రూ.15 లక్షలకు విక్రయ ఒప్పందం చేసుకుంది. ఈ విక్రయ ఒప్పందంలో భాగంగా రూ.2 లక్షలు అడ్వాన్సుగా తీసుకుంది. మిగతా డబ్బులు మరో మూడు రోజుల్లో తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఇంతలోనే లింగవ్వ అదృశ్యం కావడం స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. లింగవ్వ అదృశ్యం విషయమై ఆమె అక్కలు ఎస్పీని కలిసి న్యాయం చేయాలని కోరారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 3: క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయని జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి పోతన శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్‌లోని సప్తగిరికాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రాష్ట్రస్థాయి అండర్-17 బాలబాలికల వెయిట్ లిఫ్టింగ్ పోటీలను జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి పోతన శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజేందర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. రాష్ట్రంలోని ఎనిమిది ఉమ్మడి జిల్లాల నుంచి 150 మంది బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలల పీడీ అంతటి శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, హరికిషన్, శ్రీలక్ష్మి, పూదరి రమేశ్, బి.రాజగోపాలాచారి, చిరంజీవి, వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన కోచ్‌మేనేజర్లు పాల్గొన్నారు.

బాల నేరస్తులను గుర్తించేందుకు జిల్లా జైలులో తనిఖీలు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 3: పాన్ ఇండియా ప్రచారంలో భాగంగా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ శనివారం జిల్లా జైలును తనిఖీ చేశారు. 18 నుంచి 22 సంవత్సరాల వయస్సు కలిగిన విచారణ ఖైదీల జనన ధ్రువీకరణ పత్రాలను సేకరించి విచారించారు. ఈ సందర్భంగా 18 నుంచి 22 సంవత్సరాల వయసు కలిగిన విచారణ ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్యంలో సత్ప్రవర్తనతో మెదలాలని, నేరాలకు పాల్పడకుండా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు సూపరిండెంట్ సమ్మయ్య, జైలర్ శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్‌లు పాల్గొన్నారు.

ఇండో-నేపాల్ కరాటే పోటీలు ప్రారంభం

● 20 రాష్ట్రాల క్రీడాకారుల హాజరు



మాట్లాడుతున్న జిల్లా కాయ్ చైర్మెన్ చల్ల హరిశంకర్

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 3: గోజుర్యూ కరాటే డో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇండో-నేపాల్ కరాటే పోటీలు శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నేపాల్‌తో పాటు మన దేశంలోని 20 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా(కాయ్)చైర్మెన్, రాష్ట్ర బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు చల్ల హరిశంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మస్థైర్యానికి, ఆత్మవిశ్వాసానికి కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. కరాటే రాణించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తారని అన్నారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రంలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీల నిర్వాహకులు సురభి వేణుగోపాల్, సురభి అన్వేష్‌లు మాట్లాడుతూ నేపాల్ దేశంతోపాటు ఆదేశంలోని 20 రాష్ట్రం నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటనున్నారని అన్నారు. క్రీడాకారులకు పటాస్, కుమిటి, వెపన్, టీమ్‌కటాస్, అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి కీర్తి రాజవీరు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, పోటీల చీఫ్ జ్యూరీ, నేపాల్ కరాటే ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ బీర్‌మిత్ర, గోజుర్యూ కరాటే ఫెడరేషన్ ఇండియా చీఫ్ నాగేశ్వర్‌రావు, కాయ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ శ్రీనివాస్, ఆల్పోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, జిల్లా సైక్లింగ్ సంఘం అధ్యక్షుడు బి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర సభ్యులు కె వసంత్‌కుమార్, గోపు రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్, వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన కరాటే మాస్టర్లు సత్యశంకర్, మొండయ్య, ప్రసన్న, శ్రీనివాస్, చందర్, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై అధికారుల విచారణ

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: చింతకుంట గురుకుల కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య ఘటనపై అధికారులు శనివారం విచారణ నిర్వహించారు. డిసిపిఓ శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్1098 జిల్లా కో-ఆర్డినేటర్ సంపత్‌లు జిల్లా సంక్షేమాధికారి ఆదేశాల మేరకు గురుకుల కళాశాలను సందర్శించారు. సోమవారం రాత్రి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ప్రిన్సిపాల్, అధ్యాపకుల నుంచి వివరాలు సేకరించారు. శనివారం కళాశాలలో విద్యార్థులు లేనందున మళ్లీ ఒకసారి కళాశాలను సందర్శించి విద్యార్థుల నుండి వివరాలు సేకరించి నివేదికను పైఅధికారులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాస్మిన్ థెరిసా, బాలల పరిరక్షణ పథకం సోషనల్ వర్కర్ కవితదేవి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ సాయికిరణ్, లెక్చరర్స్, గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 3: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన అజీమ్‌పాషా (19) చెట్టుకు ఉరి వేసుకుని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పదవ తరగతి ఫెయిల్ కావడంతో కొంత కాలంగా తీవ్ర మనోవేదనకు గురవుతూ వచ్చాడు. ఏం చేయాలో పాలుపోక తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

రేపటి నుంచి ఈవీఎం, వీవీప్యాట్స్ తనిఖీ

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3: ఈవీఎం, వీవీ ప్యాట్‌ల ఫస్ట్‌లెవల్ చెకింగ్‌ను సోమవారం నుంచి నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాలలో భద్రపరిచిన ఈవీఎం, వీవీప్యాడ్ గదులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ కరీంనగర్, మానకొండూర్ చొప్పదండిల ఈవీఎంలను, వీవీ ప్యాడ్‌లను వేర్‌హౌజ్‌లకు మార్చడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్‌వో పవన్ కుమార్, పలుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన విద్యార్థులతో అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: సిల్వర్ జోన్ స్మార్ట్ కిడ్ జికె ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి అభినందించారు. రాష్ట్ర స్థాయి జికె ఒలంపియాడ్‌లో పెరటి మయాంక్‌రెడ్డి, పి ఇందహాసిత, కె హావిష్‌రెడ్డి, మహ్మద్ జైన్‌సిద్దిక్, జయంత్, జి జోయల్ డెవిస్‌లు బంగారు పతకాలు సాధించారు.

'దూదేకుల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేయాలి'

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3: దూదేకుల ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముస్లిం, నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజీమొద్దీన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శనివారం నగరంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎండి.వసీం అహ్మద్, ఎండి .ఖాషుమియా, ఎండి.బాబన్న, ఎండి.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంట సామగ్రి వితరణ



వంట సామగ్రి అందిస్తున్న ఉపాధ్యాయులు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: నగరంలోని తీగలగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఉపాధ్యాయులు సందుగుల శ్రీదేవి, తిరుక్కోవలూరి శ్రీలతలు నాలుగు వేల రూపాయల విలువైన వంట సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ, వినోద, మమత, మంగ, విజయలక్ష్మి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు

గణేష్‌నగర్, ఫిబ్రవరి 3: శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీరైట్స్‌పై విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వీసీ సంకసాల మల్లేష్ మాట్లాడుతూ మనం ఆవిష్కరించిన శాస్త్ర సాంకేతిక ఆవిష్కరణను ఏ రకంగా పేటెంట్ చేసుకోవచ్చో వివరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, నోడల్ ఆఫీసర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీరైట్స్ ఇన్ శాతవాహన యూనివర్సిటీ డాక్టర్ ఎ జయంతి, సైన్స్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, టీచింగ్ ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలి

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: కేంద్ర పథకాలు ప్రజలకు అందించే లక్ష్యంగా కార్యక్రమంలో గావ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. శనివారం కొత్తపలి పట్టణంలో బీజేపీ గావ్ చలో అభియాన్ సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షుడు కెంచ శేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్‌రావు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ సాయంత్రం జిల్లాలో ప్రారంభంకానున్న గావ్ చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ముత్తునూరి హరీష్, ఎర్రోళ్ల ప్రదీప్, కొప్పుల హరిప్రసాద్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, వేముల చంద్రశేఖర్, స్వర్గం నర్సయ్య, గోపు మునీందర్‌రెడ్డి, దూస సంతోష్, తొంటి వీరేశం, పెంటి రాజమౌళి, మ్యాకల పోచమల్లు పాల్గొన్నారు.

జమ్మికుంట టౌన్ సీఐ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్డ్

హుజూరాబాద్, ఫిబ్రవరి 3: జమ్మికుంట టౌన్ సీఐ రమేష్‌ను జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్డ్ చేస్తూ సీపీ అభిషేక్ మొహంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌లో కేసుల విషయంలో పురోగతి లేనందున సీఐ రమేష్‌ను అటాచ్డ్ చేసినట్లు తెలిసింది. ఆయన స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

ఓటరు లిస్టు అవకతవకలను సరిచేయాలని వినతి

చొప్పదండి, ఫిబ్రవరి 3: మండలంలోని అనేక గ్రామాల్లో ఓటరు లిస్టు తప్పుల తడకలుగా ఉన్నాయని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి జాబితాలు సరి చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చొప్పదండి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కింద చనిపోయిన వారిపేర్లు ఓటర్ లిస్టులో కొనసాగడం విడ్డూరంగా ఉందన్నారు. బీఎల్‌ఓలు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ , పెద్ది వీరేశం, సింగసాని రవి, మేకల రాములు, దుర్మెట్ల గంగరాజు, గుండె వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

హుజూరాబాద్, ఫిబ్రవరి 3: హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరాదేవి తెలిపారు. జాబ్ మేళాకు సుమారు 200మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఆక్సిస్ బ్యాంకు, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఎస్ బ్యాంకు, డెలివరీ తదితర సంస్థలలో ఉద్యోగాలకు వివిధ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు టైమ్ ప్రో టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ వినయ్, ఎగ్జిక్యూటివ్‌లు కుమార్, ప్రణలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సింహమూర్తి, దినకర్, మధు, శ్రీనివాస్, పరమేష్, శ్యామలాదేవి, రాజకుమార్, హరిప్రసాద్, రమేష్, స్వప్న, స్వరూప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో..

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాబ్ ఇంటర్వ్యూలు జరిగాయి. కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 20 మంది విద్యార్థులు ఏజీఐ గ్లాస్ ప్యాక్ కంపెనీలో జాబ్ ఇంటర్వ్యూలకు హాజరైనట్లు తెలిపారు. కంపెనీ నిర్వహించిన ఉద్యోగ పరీక్షలో 20 మంది ఉత్తీర్ణులై ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ఉపాధి శిక్షణ అధికారిని డాక్టర్ విజయలక్ష్మీ తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్, అకాడమిక్ ఇన్‌ఛార్జీ జి. మల్లయ్య, ప్లేస్‌మెంట్ సహాయకులు భాల భాస్కర్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ మెకానికల్ కోఆర్డినేటర్ వంశీకృష్ణ ఉన్నారు.

ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి

హుజూరాబాద్, ఫిబ్రవరి 3: వచ్చే బడ్జెట్ సమావేశాల్లో 57 ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరుతూ ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి నాయకులు శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. పొన్నం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బైరి వెంకటేశం, సిరిపాటి వేణు, లక్ష్మీ నర్సయ్య, రాజారామ్, రవీందర్, పరమేశ్వర్, మల్లికార్జున్ పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అత్యవసర సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధుల బడ్జెట్ రూపకల్పనపై ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీపీ ఇరుమల్ల రాణి మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సమ్మె'



డీఎంహెచ్‌వోకు సమ్మె నోటీసు ఇస్తున్న సీఐటీయూ నాయకులు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 3: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 16న అఖిల భారత స్థాయిలో కార్మికులు సమ్మె చేస్తున్నట్లు తెలంగాణ యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు తెలిపారు. శనివారం సీఐటీయూ నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవికి సమ్మెపై నోటీసు అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆరోగ్య రక్షణలో 195 దేశాలలో మనదేశం 145వస్థానంలో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక, రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ బంద్ నిర్ణయించినట్లు చెప్పారు. అర్బన్‌హెల్త్ సెంటర్ల ఉద్యోగులు ఎన్‌హెచ్‌ఎంకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్లతో సమ్మె చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్రవంతి, రజిత, వరలక్ష్మి, రమాదేవి, ఉమాదేవి, నిర్మల పాల్గొన్నారు.

'వారధి సొసైటీ సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలి'

కరీంనగర్ అర్బన్, ఫిబ్రవరి 3: నిరుద్యోగ యువతకు ప్రభుత్వ సంస్థలలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ కల్పన కోసం ఏర్పాటు చేసిన వారధి సొసైటీ సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలని టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి వారధి సొసైటీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆంజనేయులు అనేక అవకతవకలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డీసీసీ ఉపాధ్యక్షులు మడుపు మడుపు మోహన్, సిటీ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోసీన్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమేర్ ఉన్నారు.

అచీవర్స్ పాఠశాలలో మై జూడే

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 3: కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు మై జూడే ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల జంతువుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో విదార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

గణేష్‌నగర్, ఫిబ్రవరి 3: జాతీయ స్థాయి లీడ్ ఐఐటి నీట్ ఫౌండేషన్‌లో అచీవర్స్ విద్యార్థులు పతకాలు సాధించారు. కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠవాల విద్యార్థిని, విద్యార్థులు ఎంట్‌పై పరీక్షలలో అత్యధిక బంగారు పతకాలు, జ్ఞాపికలు సాధించారు. బంగా పతకాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్ పిల్లవి మెడల్స్ బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

'అద్వానీకి భారతరత్న హర్షణీయం'

భగత్‌నగర్, ఫిబ్రవరి 3: మాజీ ఉప ప్రధాని లాల్‌క్రిష్ణ అద్వానిని భారతరత్నతో గౌరవించడం ప్రతి హిందువుకు దక్కిన గౌరవం అని బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి సుజాతారెడ్డి అన్నారు. అద్వానికి భారతదేవ అత్యున్నత పురస్కారం భారత రత్నతో గౌరవించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సెయింట్ జార్జ్ పాఠశాలలో వీడ్కోలు హంగామా

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: నగరంలోని సెయింట్‌జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ)లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ డాక్టర్ పి ఫాతిమారెడ్డి, ముఖ్య అతిథులుగా గ్రూప్-2 అధికారి తిమ్మాపూర్ ఎస్ఐ నందగిరి శ్రీకాంత్, రిటైర్డ్ ఎంపిడిఓ అన్నవరం దేవేందర్, జిల్లా అధికారి జవరియా, ప్రిన్సిపాల్ భార్గవ్, నిరంజన్, అకాడమిక్ సీఈఓ ఉమాకాంత్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల తనిఖీ

కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 3: మల్కాపూర్ పంచాయతీ స్పెషల్ అధికారి కొత్తపల్లి మండల ఎంపీడీవో ఎడబోయిన శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఉదయం 7 గంటలకు పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో శానిటేషన్ ప్లాన్ తడి-పొడి చెత్తపై సమావేశం నిర్వహించారు. రాబోయే వేసవికాలం దృష్ట్యా పంప్ ఆపరేటర్స్‌తో తాగునీటి లీకేజీలపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అభినవ్, కారోబార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి3: రాబోయే వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి డి.అనసూయ సీతక్క అన్నారు. శనివారం ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణపై పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి జిల్లా కలెక్టర్లతో మీడియా కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారుల పాలన సాగుతుందని అన్నారు. ప్రత్యేకాధికారులకు గ్రామంపై సంపూర్ణ బాధ్యతలు, హక్కులు ఉంటాయని పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి డి.అనసూయ సీతక్క సూచించారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దే దిశగా కృషిచేయాలని కోరారు. ఈనెల 7 నుంచి 15వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగాప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను, యువతను, మహిళలను ఇందులో భాగస్వాములను చేసి గ్రామాలను శుభ్రంగా తయారు చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పథకం కింద కూలీలకు అధిక మొత్తంలో పని దొరికేలా చూడాలని, అధికారులను ఆదేశించారు. ప్రత్యేకాధికారులకు పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పంచాయతీ విధి నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సందీప్ కుమార్ సుల్తానియా ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పీ సీఈవో పవన్‌కుమార్, డీఆర్‌డీవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

'పెండింగ్ పనులను పూర్తి చేస్తాం'



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 3: నగర పాలక సంస్థలో పెండింగ్‌లో ఉన్న పనులన్నీటిని ఈయేడాదిలో పూర్తిచేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శనివారం నగరంలోని 14వ డివి జన్‌లో కార్పొరేటర్ దిండిగాల మహేశ్‌తో కలిసి 54 లక్షలతో చేపట్టనున్న డ్రైనేజీ పైపులైను పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసా గిస్తున్నామని చెప్పారు. కోటి రూపాయలతో రాజీవ్ పార్కును సౌకర్యాలతో సుందరీ కరిస్తున్నామని అన్నారు. నగరంలో 50కిపైగా పార్కు స్థలాలను గుర్తించి 40 పార్కులను అభివృద్ధి చేశామని అన్నారు. నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

'యువతను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వం'

గణేష్‌నగర్, ఫిబ్రవరి 3: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా యువతను మోసం చేసిందని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి అన్నారు. శనివారం నగరంలోని తెలంగాణ చౌక్ వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను విస్మరించిన మోదీ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధి అవకావాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ లక్షలాది యువతను మోసం చేసే విధంగా ఉందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడి ప్రభుత్వం గడిచినపది సంవత్సరాల్లో పది లక్షల ఉద్యోగాలు కూడా భర్తీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లకుపతి నాయక్, జిల్లా నాయకులు నవీన్, కృష్ణ, వినోద్, శ్రావణ్, పవన్ నవీన్, రాజేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

యాసంగి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్

హుజూరాబాద్, ఫిబ్రవరి 3: రైతులు యాసంగిలో పండించిన వరి ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500బోనస్ ఇవ్వాలని మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్ వినోద్‌కుమార్ అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని సాయిరూప గార్డెన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కృతజ్ఞత సభ జరిగింది. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్‌లు అబద్దాలు ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. ఐదేళ్ల కాలంలో కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐదు పైసలు కూడా తేలేదన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కేంద్రం నుంచి వేలాది కోట్లు తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ, టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, బండ శ్రీనివాస్, గందె రాధిక, తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, పింగిలి రమేష్, జడ్పీటీసీ బక్కారెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు

మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాలేదని కార్యకర్తలు అధైర్య పడొద్దని ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కరీంనగర్, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే ప్రభుత్వం నిలకడపై పూర్తి విశ్వాసం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయక పూర్తిగా విఫలమవుతారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి వినోద్‌కుమార్‌ను గెలిపించాలన్నారు.

రేపు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

శంకరపట్నం, ఫిబ్రవరి 3: ఈ నెల 5న నిర్వహించనున్న మానకొండూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ శనివారం కోరారు. అల్గూనూర్‌లోని శ్రీలక్ష్మీనర్సింహ గార్డెన్‌లో నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామ కృష్ణారావులు హాజరవుతారన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

హుజూరాబాద్, ఫిబ్రవరి 3: మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లు కీలకం

గంగాధర, ఫిబ్రవరి3: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల బాధ్యత కీలకమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. శనివారం గంగాధరలో నియోజకవర్గంలోని ఆరు మండలాల టీఆర్ఎస్ సర్పంచ్‌లను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని విధాల అభివృద్ధి పరచిన సర్పంచ్‌లను అభినందించారు.

విద్యార్థులు ఏకాగ్రత అలవర్చుకోవాలి

చొప్పదండి, ఫిబ్రవరి 3: విద్యార్థులు చదువుపై ఏకాగ్రత అలవర్చుకుంటే విజయం తప్పక వరిస్తుందని సిరిసిల్ల భూ విభాగం డిప్యూటీ కలెక్టర్ బొద్దుల గంగయ్య అన్నారు. చొప్పదండిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో 'విద్యార్థులు భవిష్యత్తుకు మార్గాలు' అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నిమిషం విద్యార్థి జీవితంలో విలువైందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌స్వాతి, వైస్‌ప్రిన్సిపాల్ అలివేలు దీప్తి పాల్గొన్నారు.

బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

సైదాపూర్, ఫిబ్రవరి 3: బాలల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ కమిటీ శిక్షణలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ దూలం మంజుల, ఎంపీడీవో పద్మావతి, సీడీపీవో భాగ్యలక్ష్మి, ఎస్సై జన్ను ఆరోగ్యం, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సూపర్‌వైజర్ దూడం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన బావులతో పొంచి ఉన్న ప్రమాదం



మానకొండూర్-జమ్మికుంట ప్రధాన రహదారి పక్కన వ్యవసాయ బావి

మానకొండూర్, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలోని మానకొండూర్-జమ్మికుంట ప్రధాన రహదారి పక్కన ఉన్న వ్యవసాయబావులతో ప్రమాదం పొంచి ఉంది. మానకొండూర్ నుంచి జమ్మికుంట వరకు డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా వెడెల్పు చేసి తారు రోడ్డు నిర్మించారు. మండల కేంద్రం నుంచి పచ్చునూర్ సుమారు 16 కిలోమీటర్ల వరకు రోడ్డు వెంబడి 10కి పైగా వ్యవసాయ బావులు ఉన్నాయి. ఈ రోడ్డుపై నిత్యం ఆర్టీసీ బస్సులతో పాటు లారీలు, ఆటోలు, వందలాది ద్విచక్ర వాహనాలు నడుస్తుంటాయి. బావులు రోడ్డు పక్కనే ఉండటంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ బావుల వద్ద ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా సూచికలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 3: నగరంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏడీ నరేందర్ తెలిపారు. జ్యోతినగర్ 11కేవీ, ఎల్లమ్మ ఫీడర్ 11కేవీ, సుభాష్‌నగర్ 11కేవీ ఫీడర్ పరిధిలోని జ్యోతినగర్, కోర్టు వెనకవైపు ఏరియా, మోర్ సూపర్‌మార్కెట్, రాధానిలయం ఏరియా, ఆటో నగర్ కేబుల్ బ్రిడ్జ్, డంప్‌యార్డ్ ఏరియా, సుభాష్‌నగర్, బుట్టి రాజారాంకాలని, శివాజీనగర్, వాటర్ ట్యాంక్ ఏరియా, ఎస్‌టీ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

వింధ్యావాలి విద్యార్థుల క్షేత్ర పర్యటన

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి3: జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్‌లోని వింధ్యావాలీ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ఎల్ఎండి సమీపంలోని జింకల పార్కును శనివారం సందర్శించారు. క్షేత్ర పర్యటనలో పాఠశాలలోని ఒకటవ, రెండవ తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రామవరం లక్ష్మీప్రకాశ్‌రావు, వైస్ చైర్మన్ ఆర్ పృథ్వీరావు, ప్రిన్సిపాల్ జి.ప్రశాంత్ పాల్గొన్నారు.

త్యాగరాజ ఆరాధానోత్సవం

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 3: నగరంలోని అంజనాద్రి క్షేత్రంలో శనివారం శ్రీత్యాగరాజస్వామి 177వ ఆరాధానోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. స్వామి వారికి పంచరత్న గోష్ఠి గానం, సంకీర్తనార్చనలు నిర్వహించగా సంగీత గురువులు, శిష్యులు పాల్గొన్నారు.

సమ్మక్క జాతర టెండర్లు మళ్లీ వాయిదా

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి3: రేకుర్తి సమ్మక్క, సారలమ్మ జాతరలో భాగంగా మూడు అంశాలకు భాగంగా శనివారం నిర్వహించిన టెండర్లు నాల్గవసారి మళ్లీ వాయిదా పడ్డాయి. హెచ్చుపాట రానందున వాయిదా వేసినట్లు జాతర అధికారి ఎండపల్లి మారుతి, జాతర వ్యవస్థాపక చైర్మన్ పిట్టల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటలకు వాయిదాపడిన కొబ్బరికాయల అమ్మకాలు, కొబ్బరి ముక్కల పోగు, లడ్డూ, పులిహోరా అమ్మకాలకుగాను టెండర్లు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు.

'ఎంపీగా వినద్‌కుమార్‌ను గెలిపించాలి'

కరీంనగర్‌రూరల్, జనవరి 3: కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గెలిపించుకోవాలని బిఆర్ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ అన్నారు. శనివారం మల్కాపూర్‌లోని జస్టిస్ కుమారయ్య లా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం, ప్రాముఖ్యతపై వివరించారు.

ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 3: రేకుర్తి కంటి ఆసుపత్రిలో లయన్స్‌క్లబ్ ఛైర్‌పర్సన్ లయన్ చింతల కిషన్ హంగర్ రిలీఫ్ లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఆధ్వర్యంలో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన నూకల రాయమల్లుకు ఉచితంగా 83వ కంటి శస్త్ర చికిత్సను నిర్వహించారు. ఈసందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్ కొండవేణుమూర్తి వైస్‌ఛైర్మన్ చిదుర సురేష్‌లకు కృతజ్ఞతలుతెలిపారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 3: హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం తీగలగుట్టపల్లిలోని రైల్వేస్టేషన్‌లో ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించి, రైల్వేస్టేషన్ మేనేజర్ రవీందర్‌కు సమ్మెనోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు కాశెట్టి లక్ష్మయ్య, గాండ్ల రమేష్, దాసరిప్రభాకర్, జంగా శంకర్, కాశెట్టి శ్రీను పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

సుభాష్‌నగర్, ఫిబ్రవరి3: కలెక్టర్ పమేలా సత్పతిని టిఎన్‌జిఓ అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యం లో శాలువా, పూల మొక్కతో సన్మానించారు. ఉమెన్ సివిల్ సర్వెంట్ల జాబితాలో గత సంవత్సరం బ్యూరోక్రాట్స్ ఇండియా రిలీజ్ చేసిన జాబితాలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ పమేలా సత్పతి ఐఎఎస్ ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.

సాగుపై రైతులకు అవగాహన

తిమ్మాపూర్, ఫిబ్రవరి3: మండలంలోని మొగిళిపాలెం గ్రామంలో కెవికె.జమ్మికుంట ఆధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు సాగులో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి కె.వి.కె.జమ్మికుంట ప్రధాన శాస్త్రవేత్త నీలం వెంకటేశ్వర్‌రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వరిలో మొగి పురుగు(కాండం తొలుచు పురుగు), సల్ఫేడ్ దుష్ప్రభావం తదితర సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయాధికారి జె.సురేందర్ తదితరులున్నారు.

నిరంతర సాధనతోనే అద్భుత ఫలితాలు

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 3 : విద్యార్థులు నిరంతర సాధన చేయాలని కిట్స్ కళాశాల ప్రొఫెసర్ వి. రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వి.ఎన్ హనుమకుమార్ అధ్యక్షతన జరిగాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వొడితల ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు శనివారం జరిగాయి. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

6నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

వీణవంక ఫిబ్రవరి3: మండలంలోని మామిడాలపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 6వ తేదీ నుంచి 12 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాచేపల్లి సత్యనారాయణ తెలిపారు.

చొప్పదండిలో మరో బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి

చొప్పదండి, ఫిబ్రవరి 3: చొప్పదండి మున్సిపల్ పరిధిలోని మర్లవాడ వద్ద మరో బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్ ఆర్టీసీ అధికారులను కోరారు. శనివారం ఈమేరకు కరీంనగర్-2 డిపో మేనేజర్ మల్లయ్యకు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ నాయకులు మునిగాల చందు, సంబోజి సునిల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గావ్ చలో అభియాన్

వీణవంక ఫిబ్రవరి3: మండల కేంద్రంలో బీజేపీ గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీలలో బీజేపీ ముఖ్య నాయకులు ప్రతి గ్రామానికి వెళ్లి గ్రామ పరిస్థితి అధ్యయనం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు అన్నారు.

● గన్నేరువరం: బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈ నెల 11వరకు గావ్ చలో (పల్లెకు పోదాం) అభియాన్ వర్క్‌షాప్ చేపట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డితో, మచ్చ బాలరాజు, బండి తిరుపతి, మునిగంటి సత్తయ్య పాల్గొన్నారు.